# అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 27- 8- 2026 సంపుటి : 6 సంచిక : 201 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00


# నేపాల్‌లో ఆకస్మిక వరదలు

- వరదల్లో వందలాది మంది గల్లంతు
- అందులో 105 మంది భీరతీయులున్నట్లు అంచనా
- టిబెట్‌లో భారీ వర్షాలతో ఉప్పొంగిన కోశీనది
- బురదమయంగా మారిన కొండతీర ప్రాంతం

ఖాట్మండ్,అభ్యుదయం
నేపాల్‌లో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ముంచుకొచ్చిన వరదలు అనేక మందిని పొట్టనపెట్టుకున్నాయి. 105 మంది భారతీయులు కూడా ఈ విపత్తులో గల్లంతయ్యారు. ఓ అంచనా ప్రకారం 1500 మంది గల్లంతయ్యారని అంటున్నారు. చైనాతో సరిహద్దుకు సమీపంలోని రసువా జిల్లాలోని భోటే కోశీ నదిలో ఒక్కసారిగా వరద పోటెత్తడంతో తీరంలోని అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో నేపాల్‌కు దిగువన ఉన్న బిహార్, యూపీ రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. మరోవైపు, ఈ అకస్మిక వరదలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకస్మిక వరదలు కేవలం గంటల వ్యవధిలోనే విరుచుకుపడతాయని నిపుణులు చెబుతున్నారు.

మిగతా 2లో



# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మిగతా 2లో





- ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం
- మృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...

సూర్యాపేటఅభ్యుదయం: సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న



## 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపు..

- బడివే అన్న సీఎం రేవంత్‌రెడ్డికి ఇది వర్తించదా?
- బూతులు మాట్లాడిన దానంపై చర్యలుండవా?
- సామేల్ వ్యాఖ్యలు కమిటీ పరిధిలోకి రావా?
- అధికారపక్షానికో న్యాయం.. విపక్షానికి మరోటా?
- చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రినే ముందు పిలువాలె
- సర్కార్‌పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ఫైర్

మిగతా 2లో

# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్

## అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
## ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష



హైదరాబాద్హైదరాబాద్,అభ్యుదయం
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026-ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి

మిగతా 2లో

## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

- కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,

2లో



## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే సీఎం లక్ష్యం

- అసెంబ్లీ భవన రూపకల్పనపై నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందెండ్ల మనోహర్



2లో

# 22ఎను వెంటనే తొలగించాలి

- వేధింపుల సర్కార్‌ను గద్దె దించేదాకా బీఆర్ఎస్ పోరాటం
- ప్రభుత్వం మెడలు వంచైనా 22ఏ బాధితులకు న్యాయం చేస్తం
- తక్షణమే నిషేధ జాబితా నుంచి ఆ భూములన్నీ తొలగించాలి
- లేకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తం, సెక్రటేరియట్‌ను ముట్టడిస్తం
- ప్రజలు కేంద్రంగా కేసీఆర్ పరిపాలన.. రేవంత్‌ది భూముల దందా
- ప్రభుత్వ ఆస్తులు, భూములను అమ్మడమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన
- ఇప్పటికే రూ.30వేల కోట్ల విలువైన భూములను తెగనమ్మిన ప్రభుత్వం
- సామాన్యులకు వేధింపులు.. సీఎం బంధువులకు మాత్రం విలువైన ఆస్తులు
- కూకట్‌పల్లిలో 22ఏ బాధితుల మహాగర్జనలో హరీశ్‌రావు ధ్వజం

మిగతా 2లో




హైదరాబాద్ అభ్యుదయం
: 22ఏ బాధితులు ఆందోళనపడొద్దని.. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే సామాన్యుల ఆస్తులను కాపాడేందుకు రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్‌రావు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభపక్ష ఉపనేత, హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నిషేధ జాబితాలో చేర్చిన భూములన్నింటినీ తక్షణమే రాత్రికి రాత్రే తొలగించకపోతే సెప్టెంబర్ 7న అసెంబ్లీని స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే బాధితులందరినీ ఏకం చేసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని తేల్చిచెప్పారు. ఢిల్లీలో నీట్ విద్యార్థుల పోరాటం తరహాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టంచేశారు. బుధవారం కూకట్‌పల్లి

మిగతా 2లో

# మూడు దశాబ్దాల కల నెరవేరుతుంది

- నిర్వాసితులకు పేరు, పేరునా పాదాభివందనం చేస్తున్నా
- నిర్వాసితులకు అన్ని సదుపాయాలు కల్పించాలి
- 31న సీఎం చేతుల మీదుగా వెలిగొండ ప్రారంభం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



మార్కాపురం,అభ్యుదయం
ఈ నెల 31న మూడు దశాబ్దాల వెలిగొండ కల సాకారం కాబోతోందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి రామానాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 31న ఈ ప్రాజెక్టు ప్రారంభించనున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రాజెక్టు ప్రారంభ సన్నాహక ఏర్పాట్లలో

మిగతా 2లో

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు



నిజామాబాద్, ఆగస్టు 26  నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

**మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం:**

సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు

.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ‘ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపు..



హైదరాబాద్, ఆగస్టు 23 : ‘ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నది’ అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ‘నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళున్నరు.. బోర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ‘అరేయ్ తోలుతీస్తా, బయట తిరుగనివ్వను’ అని దానం నాగేందర్, ‘పరికత్తులు లేస్తే మీ తలలు తెగుతయ్.. కత్తులతో కోలాటమాడుతా’ అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా? అని సూటిగా ప్రశ్నించారు. వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్‌జాదవ్, ముఠా గోపాల్, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధింపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశిక్ ఆక్షేపించారని తెలిపారు. ఫిరాయింపుదారులను ప్రశ్నించకుండా ఉండేందుకే కౌశిక్‌రెడ్డిపై ఎథిక్స్ కమిటీ ముసుగులో కుతంత్రానికి దిగుతున్నారని ధ్వజమెత్తారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటామని సంకేతాలివ్వడం ఆక్షేపణీయమన్నారు. ఎథిక్స్ విషయంలో అధికార కాంగ్రెస్‌కు ఓ న్యాయం.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు మరో న్యాయమా? అని నిగ్గదీశారు.

చట్టసభల్లో హుందాగా వ్యవహరించాల్సిన సీఎం, వీధిరౌడీలా బజారు భాష ఉపయోగించారని, హోంమంత్రిగా పనిచేసిన సబితాఇంద్రారెడ్డిని ఉద్దేశించి.. ఆమె మాటలు విన్నవారు జూబ్లీ బస్‌స్టాండ్‌లో బిచ్చం అడుక్కోవాల్సి ఉంటుందని అవమానించిన విషయాలను ఉటంకించారు.

### తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్



విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘంసమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘సంజీవని’

తగ్గించేలా చూసేందుకు సంజీవనివంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...‘ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.’ అని చెప్పారు.

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ఎన్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన 22ఏ బాధిత కుటుంబాల ఆవేదన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుల గోడు విన్న హరీశ్‌రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న సామాన్యులు కబ్జాదారులా? లేక ప్రజల హక్కులను లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే అసలైన కబ్జాదారా? అని నిలదీశారు. అసలు ఏ ఉద్దేశంతో ప్రభుత్వం ఈ 22ఏ ఆంక్షలను తీసుకొచ్చింది? ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, రవాణా, ఉద్యోగాలు, రైతుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం.. వాటిని గాలికొదిలేసి కేవలం భూముల చుట్టూ ఎందుకు తిరుగుతున్నదని సూటిగా ప్రశ్నించారు.

**కేసీఆర్‌ది ప్రజల పాలన.. రేవంత్‌ది భూముల దందా**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలే కేంద్రంగా పరిపాలన సాగిందని, కానీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం భూములే



కేంద్రంగా పరిపాలన సాగుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ ఆలోచనలన్నీ ప్రజల సంక్షేమం, కళ్యాణలక్ష్మి, అసరా పెన్షన్లు, బస్తీ దవాఖానలు, 24గంటల ఉచిత కరెంట్, తాగునీటి చుట్టూ తిరిగితే.. రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ కేవలం భూములను అమ్ముకోవడం చుట్టూనే తిరుగుతున్నాయని అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల హయాంలో హౌసింగ్‌బోర్డుకు చెందిన ఒక గజం భూమిని కూడా అమ్మకానికి పెట్టలేదని, కానీ రేవంత్ రాగానే సుమారు రూ.30వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను తెగనమ్మేశారని ఆరోపించారు.

**హైదరాబాద్ ఇమేజ్‌ను భ్రష్టు పట్టించారు**

నాడు కేసీఆర్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగి ఎన్నో ఐటీ కంపెనీలు, పెట్టుబడులు తరలివచ్చాయని, ఇవాళ రేవంత్ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలతో ఆ ఇమేజ్ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని హరీశ్‌రావు దుమ్మెత్తిపోశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో రూపాయి పెట్టుబడి పెట్టే ధైర్యం చేయడం లేదని చెప్పారు. మొన్న మలాజిగిరి, మేడ్చల్, నిన్న కుత్బుల్లాపూర్, ఇవాళ కూకట్‌పల్లి.. ఎకడికి వెళ్లినా వేలాది మంది 22ఏ బాధితులు తమ ఆవేదన వెళ్లగకుతున్నారని పేర్కొన్నారు.

# నేపాల్‌లో ఆకస్మిక వరదలు



ఒక్కసారిగా భారీ స్థాయిలో కుండపోత వర్షం కురిసినా, లేదా నదీప్రవాహానికి అడ్డుగా ఉండే కొండచరియలు విరిగి పడిన సందర్భాల్లో కూడా ఆకస్మిక వరదుల దిగువన ఉన్న ప్రాంతాలను ముంచెత్తుతాయి. కొండల్లోని మంచు కరగడంతో ఏర్పడే గ్లేషియల్ సరస్సులు అస్థిరమై ఒక్కసారిగా కిందకు దూసుకొచ్చిన సందర్భాల్లో కూడా లోతట్టు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తుతాయి. అంతెత్తున ఉండే కొండల నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నీటి ప్రవాహానికి తన దారిలో ఉన్న అన్ని నిర్మాణాలను నేలమట్టం చేయగల శక్తి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, రసువా జిల్లాలో వర్షాలకు అవకాశం తక్కువని అక్కడి వాతావరణ శాఖ ముందే అంచనా వేసింది. కానీ నేపాల్‌కు ఎగువన ఉన్న టిబెట్‌లో భారీ వర్షం కురిసిన విషయం శాటిలైట్ చిత్రాల్లో బయటపడ్డట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయమై తమను ముందస్తుగా హెచ్చరించడంలో చైనా విఫలమైందని ఇప్పటికే నేపాల్ జర్నలిస్టు ఒకరు నెట్టింట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాలయాల్లో ఉన్న నేపాల్‌లో భారీ పర్వతాలు, వాటి నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నదులతో ఎల్లప్పుడూ ముప్పు పొంచి ఉంటుంది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా




కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

### మూడు దశాబ్దాల కల నెరవేరుతుంది

భాగంగా ఆయన మంగళవారం రాత్రి ఫీడర్ కెనాల్ లో ముఖ్యమంత్రి ప్రారంభించే రెగ్యులేటర్ గేట్లు అమర్చే పనులను పరిశీలించారు. వెలిగొండ వద్ద ముఖ్యమంత్రి జలహారతి ఇచ్చే, ఘాట్, స్థూపం, సభా స్థలం ఏర్పాట్ల పై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. నిర్వాసితుల కాలనీలను సందర్శించి, మౌలిక వసతుల కల్పనపై కలెక్టర్ కు, అధికారులకు పలు సూచనలు చేశారు.

వెలిగొండ ప్రారంభోత్సవ వేళ చంద్రబాబుకి, నిర్వాసితులకు ఇక్కడి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు.

వెలుగొండ కోసం భూములు, ఆస్తులు త్యాగం చేసిన నిర్వాసితులందరికీ, పేరు పేరునా పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. 7వేల నిర్వాసితుల కుటుంబాల త్యాగఫలితమే నేడు, లక్షలాది ఎకరాలకు సాగు, లక్షలాది ప్రజలకు త్రాగునీరు అందబోతుందన్నారు.

నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిది. భవిష్యత్ లో వాళ్ళకి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

**అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలు విధించిన కెనడా**



కెనడా,ఆగస్ట్26 అమెరికా, కెనడా మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించింది. 27.6 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన.. 700లకు పైగా అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ దేశ పరిశ్రమల శాఖ మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపేన్ ప్రకటించారు. 25 శాతం సుంకాలు ఉన్న వస్తువుల్లో గృహోపకరణాలు, జున్ను వంటి పాల ఉత్పత్తులు, చేపలు, సముద్రపు ఆహారం వంటివి ఉన్నాయి. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులతో పాటు ఫర్నిచర్, వస్త్రాలకు అత్యధికంగా 50 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులు, ఉత్పత్తులపై 15, 25 శాతం చొప్పున ప్రతిసుంకాలు విధించింది. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ తాజా ప్రకటన వెలువడింది. అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలతో పాటు, దేశీయ వ్యాపారాలు, కార్మికుల కోసం కెనడా 7.5 బిలియన్ కెనడియన్ డాలర్లతో సహాయ ప్యాకేజీని ప్రకటించింది. 'అమెరికా ప్రతిపాదించిన కొత్త నిబంధనలు కెనడా ప్రయోజనాలకు అనుకూలంగా లేవు. కెనడా నుంచి ఎక్కువ ఆశిస్తున్న అగ్రరాజ్యం.. ప్రతిఫలంగా మాకు చాలా తక్కువ వనరులను ఇస్తోంది. అందువల్లే మా కార్మికులు, వ్యాపారాలు, వ్యూహాత్మక రంగాలు.. జాతీయ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేందుకు ఆ దేశంతో చర్చలు నిలివేశాం' అని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కెనడా దశాబ్దాలుగా అమెరికాను దోచుకుంటోందని మరోవైపు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ఆరోపించింది. తాజా సుంకాలతో ట్రంప్ దాని దోపిడీకి ముగింపు పలికారని తెలిపింది. వివక్షపూరితమైన ఆ దేశ వాణిజ్య పద్ధతులను ఇకపై తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. 'చర్చల సమయంలో ఉక్కు, అల్యూమినియం, కలప ఇతర వస్తువులపై భారీ తగ్గింపులు చేపట్టడానికి హామీ ఇచ్చాం. ప్రపంచంలోని ఏ దేశానికీ ఇవ్వని ప్రాధాన్యతను కెనడాకు ఇచ్చాం. అయినప్పటికీ ఒప్పందం నుంచి వైదొలిగారు. చర్చలకు బదులుగా ప్రతీకారాన్ని ఎంచుకున్నారని పేర్కొంది.

# అమెరికా మరో దుందుడుకు చర్య

**వీసా ఇంటర్వ్యూల నిలిపివేత**




వాషింగ్టన్,ఆగస్ట్26 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇమిగ్రేషన్ విధానాలతో వలసదారుల్ని వణికిస్తున్నారు. తాజాగా అమెరికా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను అర్ధంతరంగా నిలిపివేసింది. కొన్ని షెడ్యూల్డ్ ఇంటర్వ్యూలను రద్దు చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, దానిలో భాగంగానే వీసా అపాయింట్‌మెంట్ల సర్దుబాటు జరుగుతుందని అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే ఇంటర్వ్యూలు షెడ్యూల్ అయిన దరఖాస్తుదారులకు రద్దుపై మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రీషెడ్యూలింగ్ సమయం గురించి త్వరలో తెలియజేయనున్నారు. రాయబార కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న శిక్షణ కార్యక్రమం దేని గురించి, అది ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై విదేశాంగ శాఖ పూర్తి వివరాలు వెల్లడించలేదు. అయితే.. యూఎస్ ప్రభుత్వ పథకాలపై ఆధారపడే అవకాశం ఉన్న దరఖాస్తుదారులను కాన్సులర్ అధికారులు వడపోసి, తొలగించేలా ఈ శిక్షణా కార్యక్రమం ఉండనున్నట్లు తెలుస్తోంది.

# ఇరాన్‌పై కొత్తగా దాడులు చేయబోం

**విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి**



వాషింగ్టన్,ఆగస్ట్26

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు ప్రస్తుతానికి ఆగినా.. యుద్ధ మేఘాలు మాత్రం తొలగిపోలేదు. ఇరాన్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేసేలా ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం తాజాగా కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై కొత్తగా దాడులు ఉండవని విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. మిత్రదేశాలకు ఈ విషయాన్ని తెలియజేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇరాన్ వైపు నుంచి మళ్లీ దాడులు ప్రారంభమయితే అమెరికా సైనిక చర్య చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు వెల్లడించారు. దాడులు ఉండవని చెప్పినప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల నుంచి నౌకల రాకపోకలను కట్టడిచేసేలా హర్మూజ్‌లో దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. మరోవైపు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నడ్డివిరిచేలా కొత్త ఆంక్షలతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రో కెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల (జాం బజీనిఇబితినీనిబ నీని ఎసజీని) లక్ష్యమని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# అమెరికా బెదరింపులను ఎవ్వరూ లెక్క చేయరు

**ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాగేర్ గాలిబఫ్ హెచ్చరిక**



టెహ్రాన్,ఆగస్ట్26 ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలు కొనసాగించే దేశాలపై మరిన్ని ఆంక్షలు విధిస్తామనే అమెరికా హెచ్చరికలపై ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగేర్ గాలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా ఇతర దేశాలను శాసించే స్థితిలో లేదని ఆయన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా పెద్ద పెద్ద హెచ్చరికలు చేస్తుంటుందని, వాటిని ప్రపంచంలోని ఏ దేశాలూ పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ఆ విషయం అమెరికాకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు.. తమ వైఖరిని స్పష్టంగా తెలిపాయని గాలిబఫ్ చెప్పారు. ఇటీవల అమెరికా మంత్రి స్కాట్ బెసెంట్ ఇరాన్‌తో ఆర్థిక లావాదేవీలు కొనసాగించే దేశాలు, సంస్థలపై కొత్త ఆంక్షలు విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే చర్యలకు అమెరికా శ్రీకారం చుట్టింది. అయితే అమెరికా ఒత్తిళ్లకు తాము తలొగ్గబోమని గాలిబఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో ఇరాన్-అమెరికా మధ్య ఆర్థిక, దౌత్యపరమైన ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కళ్ల ముందే నా భార్య చనిపోయింది

**డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం అంటూ ప్రయాణికుల రోదన**




సూర్యాపేట,ఆగస్ట్26 తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదం గురించి బస్సులో ప్రయాణిస్తూ.. తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికుడు చెప్పిన మాటలు వింటే కన్నీళ్లు రాక మానవు. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తుండగా కోదాడ మండలం దుర్గాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీ బ్రేక్ తీసుకున్న అనంతరం బస్సు తిరిగి ప్రారంభమైన గంటలోపే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ క్షతగాత్రుడు చెప్పాడు. వెనుక సీట్లో తన భార్య కూర్చుందని, ప్రమాదంలో ఆమె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని క్షతగాత్రుడు ఆరోపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే పెద్దపెద్ద ఇనుప రాడ్లు బస్సులోని ప్రయాణికులపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని, ఆ గాయాల కారణంగానే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఆరుగురి ప్రాణాలను బలితీసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు. అప్పటికే ప్రమాదానికి గురై రోడ్డుపై ఆగిపోయిన లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన తర్వాత లారీ రోడ్డుపైనే ఆగిపోవడం, ఆ లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వల్లే ప్రాణనష్టం జరిగిందన్నా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రమాదంలో ఆరుగురు ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందారని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. మరో 14 మంది తీవ్ర గాయాలతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 14 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రులకు తల, ఛాతి, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు. బలమైన ఇనుప రాడ్లపై పడటం వల్లే పలువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు.

# డిజిటల్ అరెస్ట్‌కు గురైన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి

**- ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం**

**-సకాలంలో స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు**

హైదరాబాద్,ఆగస్ట్26 'డిజిటల్ అరెస్ట్' పేరుతో 85 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఎ అధికారినంటూ గుర్తుతెలియని వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. ఆయన ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం జరిగిందని రిటైర్డ్ ఉద్యోగిని నిందితుడు భయపెట్టాడు. అనంతరం ఈ కేసు నుంచి బయట పడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెరిఫికేషన్ పేరుతో నమ్మించి.. తన బ్యాంక్ ఖాతాలో రూ.85.20 లక్షలు జమ చేయాలని బాధితుడికి సైబర్ కేటుగాడు సూచించాడు. నిందితుడి మాటలు నమ్మిన బాధితుడు ఆ మొత్తాన్ని అతను సూచించిన ఖాతాలో జమ చేశాడు. మరో రూ.42 లక్షలు చెల్లించాలని నిందితుడు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. దీంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన రిటైర్డ్ ఉద్యోగి.. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తెలంగాణ సైబర్ పోలీసులు.. కోయంబత్తూరులోని ఐడిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్‌లో నిందితుడి ఖాతాను గుర్తించి, అందులో ఉన్న రూ.85.20 లక్షలను ఫ్రీజ్ చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ సిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ సూచించారు.

# భూతనాథ సరస్సులో ఆరు మృతదేహాలు లభ్యం

**పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు**

బెంగళూరు,ఆగస్ట్26 కర్ణాటకలోని భూతనాథ సరస్సులో ఈ రోజు ఉదయం ఆరు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయా అని పోలీసులు గాలిస్తున్నారు. ప్రముఖ చారిత్రక పట్టణమైన బాదామిలో గుహాలయాలకు కింది భాగంలో భూతనాథ సరస్సులో స్థానికులు బుధవారం ఆరు మృతదేహాలను గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సరస్సులో ఇంకా ఏవైనా మృతదేహాలు ఉన్నాయేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమైన సరస్సు ప్రముఖ పర్యటక ప్రాంతం అయినందున దీనిని వీక్షించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు సరస్సులో పడి చనిపోయారా?, ఏమైనా ఆత్మహత్యా కోణమా?, ఎగువ నుంచి ఏమైనా కొట్టుకొచ్చాయా?, వీరితోపాటు ఇంకెవరైనా ఉన్నారా?, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారా? అనే దిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

ఎల్లారెడ్డి, ఆగష్టు, 26: ఎల్లారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కేంద్రం కాలాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, వారికి అందుతున్న విద్యా సదుపాయాలు, ప్రత్యేక విద్యా విధానాలు, తల్లిదండ్రుల పాత్ర తదితర అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సహిత విద్యా సిబ్బంది, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారి విద్యాభ్యాసానికి అవసరమైన సహకారం అందించడం, పాఠశాలల్లో వారికి అందుతున్న ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలానికి చెందిన ఐఈఆర్‌పీ డి. వెంకటేశం విధుల్లో ప్రతిభ కనబరుస్తూ దివ్యాంగ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా విద్యాధికారి మల్లికార్జున్ చేతుల మీదుగా ఉత్తమ ఐఈఆర్‌పీగా సన్మానం అందుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు విద్యాపరంగా, సామాజికంగా అండగా నిలవడంలో ఐఈఆర్‌పీల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రత్యేక అవసరాలను గుర్తించి, వారికి తగిన మార్గదర్శకత్వం అందిస్తూ పాఠశాల విద్యలో ముందుకు తీసుకెళ్లేందుకు ఐఈఆర్‌పీలు చేస్తున్న కృషిని అభినందించారు. ఉత్తమ ఐఈఆర్‌పీగా సన్మానం పొందిన డి. వెంకటేశం మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా అధికారులు నాగవేందర్, కృష్ణ చైతన్య, జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ఐఈఆర్‌పీలు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహిత విద్యా సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.

# గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం ఆగస్టు 26:గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# మానవతా సేవకు ప్రతీకగా రక్తదాన శిబిరంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ ఆగస్టు 26 :
మానవ మహోపకారి, విశ్వ కారుణ్యమూర్తి, జగత్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహీ వసల్లం వారి జన్మదినాన్ని పురస్కరించుకుని నందిగామ పట్టణంలోని ప్రతిభ హైస్కూల్ వేదికగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు.
ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, కూటమి నాయకులతో కలిసి రక్తదాన శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సౌమ్య , రక్తదాతలను అభినందించారు. అత్యవసర సమయంలో ఒకరి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో విలువైన సేవ అని, సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహీ వసల్లం బోధించిన ప్రేమ, దయ, సేవా భావాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలంతా పరస్పర సహకారం, సోదరభావంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సౌమ్య ఆకాంక్షించారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, మత పెద్దలను, కూటమి నాయకులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత మరియు రక్తదాతలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- మాచర్లలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ




మాచర్ల,ప్రతినిధి, ఆగస్టు 26:
పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాచర్ల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డులోని సెయింట్ జేవియర్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటన, విశాఖపట్నంలో ఎల్‌కేజీ విద్యార్థి మృతి ఘటన వంటి పరిణామాలు పాఠశాలల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు.
ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సురక్షిత వాతావరణం కల్పించేలా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం మాచర్ల మండల రెవెన్యూ అధికారి బి. కిరణ్‌కుమార్‌కు మెమొరాండం అందజేశారు.
ఈ సందర్భంగా ఎంఆర్‌ఓ బి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి, ఉత్తమ ఉపాధ్యాయుల నుంచి విద్యను పొందడం వల్లే తాము నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.
పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు ఉపాధ్యాయుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.
ఎంఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించి, సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల రవాణా విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పాఠశాల బస్సులు, విద్యార్థుల రవాణా వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హత, భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో దృష్టి సారించాలని కోరారు.
విద్యార్థులను సోషల్ మీడియా ప్రభావం నుంచి దూరంగా ఉంచడంతో పాటు వారి నడవడిక, స్నేహితుల పరిచయాలు, ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.మాచర్ల పట్టణంలో మొత్తం 48 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





ఇబ్రహీంపట్నం ఆగస్టు 26:గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.
గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం సొంత నిధులతో సీసీటీవీ కెమెరాలు.. పట్వారీ శశిధర్



ఆగస్టు26 శేరిలింగంపల్లి ప్రతినిధి:
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్2లో శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దేవాలయం నందు ప్రజల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు దృష్టిలో ఉంచుకుని "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో, తన సొంత నిధులతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయటం జరిగింది.
తమ సొంత నిధులతో "సీసీటీవీ కెమెరాలను" ఏర్పాటు చేసి కాలనీలోని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కాలనీ భద్రతకు తోడ్పడిన మన ప్రజా నాయకులు పట్వారీ శశిధర్ పీజేఆర్ నగర్ ఫేస్2" కమిటీ సభ్యులు,కాలనీవాసులు.కాలనీ పెద్దలు యాదగిరి, శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే తన ప్రధాన బాధ్యతని, కాలనీలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు జరుగకుండా,భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని,ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యల విషయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా కాలనీలో భద్రత మరింత పటిష్టం అవుతుందని, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించేందుకు పోలీసులకు కూడా ఇది సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగయ్య, బాబ్జి కాలనీవాసులు యాదగిరి, శ్రీనివాస్,బాలస్వామి గౌడ్, దశరత్ గౌడ్, రాజు,నరేష్, మల్లేష్, యువకులు.టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మానందపురం గ్రామంలో తహసీల్దార్ విచారణలు



మాచర్ల ప్రతినిధి ఆగస్టు 26:
మాచర్ల మండలం బ్రహ్మానందపురం గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో విచారణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తులు, సమస్యలను పరిశీలిస్తూ సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణ ప్రక్రియను అధికారులు, సిబ్బంది సమన్వయంతో కొనసాగించారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు గర్వించదగ్గవి



ఆగస్టు 26: శేరిలింగంపల్లి ప్రతినిధి:
మహమ్మద్ ప్రవక్త జన్మించిన రోజు ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కేటీఆర్ నగర్ కాలనీ లలో ఉన్న దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య విలేకరి ప్రకాష్ ని పరామర్శించిన వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి





ఆగస్టు 26, కనేకల్లు :
నేటి దినపత్రిక సూర్య విలేకరి తండ్రిగారైన రాపా జయరాముడు గత వారంలో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి బుధవారం నేటి దినపత్రిక సూర్యా విలేఖరి రాపా ప్రకాష్ ను పరామర్శించారు. అనంతరం రచ్చుమర్రి గ్రామం నందు వైయస్సార్సీపి నాయకుడు సన్నక్కి చిరంజీవి గత కొద్ది రోజుల కిందట బళ్ళారి సిటీ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మెట్టు విశ్వనాథరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, బీసీ సెల్ విభాగ జిల్లా ఉపాధ్యక్షులు హళ్లి నాగరాజు, ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, శర్మాస్, మల్లికార్జున మరియు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో రాణించిన అన్నాచెల్లెళ్లను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- బెంగళూరు, హైదరాబాదులో జరిగిన పోటీల్లో సత్తా చాటిన మగ్బూల్ బాషా, హజరాబీ
- ఎమ్మెల్యే సునీతతో ఆత్మకూరు నూతన ఎస్ఐ మర్యాదపూర్వక భేటీ





రాప్తాడు,ఆగస్టు 26.అంతర్జాతీయ టైక్వాండో పోటీలకు ఎంపికైన అన్నా చెల్లెళ్లు మగ్బూల్‌బాషా, హజరాబీలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం మండలం తపోవనం సమీపంలో ఉన్న స్వర్ణగ్రామం వద్ద శిక్షణ పొందిన వీరు తొలిసారిగా జులైలో బెంగళూరులో జరిగిన దక్షిణ భారత స్థాయి
తైక్వాండో పోటీల్లో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ ప్రతిభ ఆధారంగా హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుంచి 23 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో ఇద్దరు చిన్నారులు అద్భుతమైన ప్రతిభతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శిక్షకుడు మహబూబ్ బాషా ఈ ఇద్దరు చిన్నారులతో కలసి అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిశారు. చిన్నారుల ప్రతిభ తెలుసుకొని ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆ చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. శిక్షకుడిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. మరోవైపు ఆత్మకూరు నూతన ఎస్ఐ గా నియమింపబడిన లక్ష్మణరావు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆత్మకూరులో పరిస్థితుల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు....

## గొర్రెల దొంగతనం కేసును ఛేదించిన రామగిరి పోలీసులు..

### సుమారు రూ.12 లక్షల విలువైన 81 గొర్రెలు సురక్షితంగా స్వాధీనం..



పుట్టపర్తి, ఆగస్టు 26
రామగిరి మండలం సుద్దకొండపల్లి గ్రామానికి చెందిన కురుబ బిల్లే నాగరాజు తన గొర్రెల మందను కాపాడేందుకు రొద్దం మండలం పెద్దకోటిపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (28)ను గొర్రెల కాపరిగా నియమించుకున్నాడు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం మరో ఇద్దరు వ్యక్తుల సహకారంతో యజమానికి చెందిన సుమారు 81 గొర్రెలను మంద నుంచి తప్పించి, సుమారు 15 కిలోమీటర్ల దూరం వరకు తోలుకొని వెళ్లినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దొంగిలించబడిన గొర్రెల విలువ సుమారు రూ. 12 లక్షలు ఉంటుందని యజమాని తెలిపాడు.
సమాచారం అందుకున్న వెంటనే రామగిరి పోలీసులు అప్రమత్తమై, గొర్రెల కదలికలను మరియు నిందితుల ఆచూకీని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల నిరంతర పర్యవేక్షణతో తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గొర్రెలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని యజమానికి అప్పగించినట్లు సిఐ మహమ్మద్ అలీ తెలిపారు. పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో గొర్రెలను తరలించిన వ్యక్తితో పాటు వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నట్లు సిఐ తెలియజేశారు. ఈ కేసులో రామగిరి ఎస్ఐ ప్రదీప్ రాజ్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ శాశవళి, కానిస్టేబుళ్లు ముక్కనేశ్వర, లక్ష్మీనారాయణ రెడ్డి సమర్థవంతంగా పనిచేశారు. సమయస్ఫూర్తితో స్పందించి, గొర్రెలను త్వరితగతిన గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో వారు కీలక పాత్ర పోషించారు. గొర్రెలు, పశువులు పెంచుకునే రైతులు మరియు కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని రామగిరి పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహ్మాద్ ప్రవక్త

- మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- నగరంలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే
-ప్రవక్త బోధనలను పాటించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన



అనంతపురం,ఏపీ అక్షర విజయం ఆగస్టు 26:మానవళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నగరంలోని పలు దర్గాలను సందర్శించారు. ముందుగా పాతూరులోని బంగారువీధిలో ఉన్న శ్రీ సయ్యదా మాసుమా బీబీ సాహెబా, సారాన్ బీబీ సాహెబా దర్గాకు వెళ్లారు. అక్కడ ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆసార్ దర్గాను దర్శించుకున్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ముస్లిం సోదరులకు ఆయన మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మాద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని.. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు.
శాంతియుత సమాజం కోసం మహ్మాద్ ప్రవక్త కృషి చేశారని.. ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## అభిమానానికి కృతజ్ఞతాభివందనాలు : ఎమ్మెల్యే కాలవ



ఆగస్టు 26,రాయదుర్గం : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం నాటి రాయదుర్గం నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా రాయదుర్గం పట్టణంలో వేలాదివ ంది ఆయన వెంట నడవడం పట్ల బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కాలవ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి రాయదుర్గం వచ్చిన లోకేష్ బాబుకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారన్నారు. టిడిపి కార్యకర్తలు చూపిన ఉత్సాహం, అంకితభావం అందరినీ అబ్బురపరచాయన్నారు. పట్టణంలోని ఎన్.టి.ఆర్. విగ్రహం నుంచి జూనియర్ కళాశాల వరకు సాగిన రోడ్ షో అదిరిందన్నారు. యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని లోకేష్ బాబు ముందు తమ సంఘీభావాన్ని ప్రదర్శించారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా యువతకు ఉద్యోగాల కల్పనకు లోకేష్ చేస్తున్న కృషిని గుర్తించడం వల్లే ఇంత భారీ స్పందన సాధ్యమైందన్నారు.
కణేకల్లు క్రాస్ వద్ద కూడా వందల మంది లోకేష్ ను స్వాగతించారన్నారు. అలాగే నల్లంపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగడం కోసమెరుపుగా కాలవ పేర్కొన్నారు. ఉదయం నుంచి నాయకులు, కార్యకర్తలు లోకేష్ కార్యక్రమంలోనే ఉన్నా, ఆహ్వానితులందరు సాయంత్రం పార్టీ సమావేశంలో రెట్టించిన ఉత్సాహం చూపడం రాయదుర్గం టీడీపీ పటిష్టతను చాటిందన్నారు. మంగళవారం రోజంతా లోకేష్ రాయదుర్గం నియోజకవర్గంలోనే గడపడం, అందరితో ఓపిగ్గా మాట్లాడటం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యకర్తల సమావేశంలో కణేకల్లులో ప్రభుత్వ
డిగ్రీ కళాశాల ఏర్పాటుపై స్పష్టత ఇవ్వడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉజ్వల భవిష్యత్తు ఉన్న నారా లోకేష్ పర్యటన రాయదుర్గం తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తుందనడం ఎలాంటి అతిశయోక్తి కానేరదన్నారు.

## ఘనంగా జిహ్వేశ్వర స్వామి జయంతి వేడుకలు.



ఆగస్టు 26,రాయదుర్గం : పట్టణంలో బుధవారం స్వకులసాలి సమాజ ఆధ్వర్యంలో సమాజ మూలపురుషుడు భగవాన్ జిహ్వేశ్వర స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. జయంతి సందర్భంగా హాటకేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. జిహ్వేశ్వర స్వామి చిత్రపటాన్ని వెండి రథం పై ఉంచి పట్టణ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వకులసాలి సత్రంలో స్వామివారి నామకరణం మహోత్సవం, చరిత్ర పఠనం జరిగింది. అనంతరం అన్నదానం జరిగింది. ఇటీవల జరిగిన పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన సమాజ విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు విద్యా వర్ధక సంఘం, సమాజము తరపున అందజేశారు. శుక్రవారం 28వ తేదీన శ్రావణ పౌర్ణమి సందర్భముగా ఆలయ ఆవరణలో యజ్ఞోపవీత ధారణ ఉపాకర్మ నిర్వహిస్తారని సమాజా అధ్యక్షులు సఫారె వెంకటేశులు తెలిపారు. రాజరాజేశ్వరి మహిళా మండలి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తేదీన వరమహాలక్ష్మి వ్రతం జరుగుతుందని మహిళా మండలి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వకుల శాలి సమాజానికి చెందిన అనేకమంది పాల్గొన్నారు.

## కణేకల్లులో ఘనంగా మిలాద్- ఉన్- నబీ వేడుకలు



ఆగస్టు 26,కనేకల్లు : పట్టణం నందు మిలాద్–ఉన్–నబీ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సయ్యద్ మొహమ్మద్ అబ్దుల్ వహాబ్ ఖాద్రీ, సయ్యద్ మొహమ్మద్ ముర్షద్ పీర్ ఖాద్రీ, సయ్యద్ మొహమ్మద్ నేమతుల్లా ఖాద్రీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని దిగువగేరి మదీనా మస్జిద్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు జెండా ర్యాలీ నిర్వహించి హజరత్ దివాన్ పీర్ దర్గా వద్దకు చేరుకున్నారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ మొహమ్మద్ వహాబ్ ఖాద్రీ, సయ్యద్ మొహమ్మద్ ముర్షద్ పీర్ ఖాద్రీ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ఉపదేశాలు తెలుపుతూ.. ప్రవక్త ముహమ్మద్ (సొ.అ.వ) జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గం అనుసరించాలని సూచించారు. పవిత్ర ఖురాన్ లో ఉండే కొన్ని ముఖ్యమైన అంశాలను, మొహమ్మద్ ప్రవక్త జీవిత ఉపదేశాన్ని ముస్లిం సోదరులకు తెలియజేశారు. అనంతరం మదీనా మస్జిద్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



ఆగస్టు 26,కనేకల్లు: మండల పరిధిలోని ఎన్. హనుమాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కళ్యాణోత్సవం మరియు పల్లకి సేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా సాగింది. సర్వాంగ సుందరంగా అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపించారు. అనంతరం సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై స్వామివారిని ఆసీనులను చేసి గ్రామంలోని పురవీధులలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, కోలాటాలు మరియు భజనల నడుమ సాగిన ఈ పల్లకి సేవతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలో చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## సంపాదకీయం

# ఆర్థికపతనం దిశగా .. అమెరికా ఫస్ట్ నినాదం !




ఇరాన్‌తో జరిగిన యుద్ధం, అంతర్జాతీయంగా వివిధ దేశాలతో అనుసరిస్తున్న విధానా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల సామాన్య పౌరులను చికాకు పెట్టిస్తోంది. ఇప్పటికే అక్కడ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యాసవర ధరలు కూడా పెరిగాయి. ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికా ఓ రకంగా చతికిలపడిందనే చెప్పాలి.ూఈ అనుభవం రష్యాకు కూడా వచ్చింది. ఉక్రెయిన్‌పై దాడులు రష్యానూ దెబ్బతీసాయి. యుద్ధాలతో విజయం దక్కకపోగా... ఆర్థిక రంగంలో వైఫల్యాలలు తీవ్రమవుతున్నాయి. దేశంలో సగటు పౌరులు ట్రంప్‌ను ఎన్నుకున్నందుకు బాధ పడుతున్నారు. ప్రపంచంతో సక్రమమైన సంబంధాలు కోల్పోవడంతో వారు అనేక రంగాల్లో ఇబ్బందులు పడుతున్నారు.వలసలపై ఆంక్షలు, ప్రపంచ దేశాలపై విచక్షణారహిత సుంకాల సమరం అమెరికాను అన్ని విధాల దెబ్బతీస్తున్నాయి. భౌగోళిక రాజకీయాలలోను, అంతర్జాతీయ ఆర్థిక రంగంలోనూ అభ్యుదయానికి కాకుండా అరాచకానికి ట్రంప్ కారకుడు అవుతున్నారు. భారత్ సహా వర్ధమాన దేశాలన్నీ ఆర్థిక సంక్షోభం అంచుకు చేరుతున్నాయి. ఇవన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా అమెరికాను కూడా ముంచుతున్నాయి. అయినా ట్రంప్ ఇవేవీ గమనించడం లేదు. వచ్చే నవంబర్‌లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లుతున్న అమెరికా ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుందా అనుమానాలు బయలుదేరాయి. లేక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తున్న విషయమిది. అమెరికాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది వేరుగా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. నిరంతర యుద్ధ వ్యయాలు, సంపన్న వర్గాలకు పెద్ద ఎత్తున పన్ను కోతలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల మూలంగా తీవ్రమవుతున్న ఇంధన, సరఫరాల సంక్షోభాలు కూడా తోడయ్యాయి. అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ ప్రాబల్యం తగ్గడం మొదలైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు పరిస్థితిని మరింతగా దిగజార్చి వేస్తున్నాయి. ఫలితంగా అమెరికా జాతీయ రుణం ఆ దేశ స్థూల దేశియోత్పత్తిలో 126 శాతంగా ఉన్నది. పోటీదారు అయిన చైనా జాతీయ రుణం జీడీపీలో 83 శాతంగా మాత్రమే ఉండగా జపాన్ జాతీయ రుణం జీడీపీలో ఇంచుమించు 250 శాతంగా ఉన్నది. అయితే జపాన్ ప్రభుత్వం తీసుకున్న రుణాలలో అత్యధికం దేశీయ బ్యాంకులు, మదుపుదారుల నుంచి తీసుకున్నవే. అమెరికా తనకు అవసరమైన నిధులను చాలా వరకు ఫెడరల్ రిజర్వ్ బాండ్లను విక్రయించడం ద్వారా సమకూర్చుకుంటున్నది. ఈ బాండ్ల కొనుగోలుదారు లలో అత్యధికులు విదేశీ సంస్థలు, మదుపుదారులే కావడం గమనార్హం. ఈ భారీ రుణంపై ఏటా 1 లక్ష కోట్ల డాలర్లకు పైగా వడ్డీ చెల్లిస్తున్నారు. అమెరికా ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేసినవారు నష్టాలు వాటిల్ల వచ్చనే భయంతో వాటిని విక్రయిస్తున్నారు. తక్కువ వడ్డీ రేట్లకు ఆ బాండ్లను మరిన్ని కొనడానికి నిరాకరి స్తున్నారు. ఈ పరిస్థితి కూడా అమెరికా రుణ సంక్షోభానికి దారితీసింది. దీని నుంచి బయట పడేందుకు తాను అమ్మిన బాండ్లను తానే కొనుగోలు చేసేందుకు అమెరికా సంసిద్ధమయినప్పటికీ పరిస్థితి మెరుగు పడడం లేదు. ఫెడరల్ ప్రభుత్వం తీసుకునే రుణం గరిష్ఠంగా 41.1 ట్రిలియన్ డాలర్లకు మించకూడదని గత ఏడాది అమెరికా కాంగ్రెస్ పరిమితి విధించింది.

అయితే అంతకంతకూ పెరుగుతోన్న జాతీయ రుణ పరిమాణం ఆ గరిష్ఠ పరిమితిని 2027 ద్వితీయార్థంలో దాటుతుందని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఇదంతా కూడా వాణిజ్య విధానాల కారణంగానే అని చెప్పుకోవాలి. వివిధ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించడంతో స్వేచ్ఛా వాణిజ్యం దెబ్బతింది. ప్రతిసెకనూ 90వేల డాలర్ల మేరకు, దినసరిన 7.8 బిలియన్ డాలర్ల మేరకు జాతీయ రుణం పెరుగుతుందని కాంగ్రెస్ జాయింట్ ఎకనామిక్ కమిటీ వెల్లడించింది.

2036 సంవత్సరం నాటికి ఈ రుణభారం 64 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని కూడా ఆ కమిటీ పేర్కొంది ప్రతి అమెరిన్ పౌరుడిపై తలసరి రుణభారం 1,19,686 డాలర్లుగా లెక్క కట్టింది. అమెరికాకు ఈ రుణ దుస్థితి దాపురించడానికి డెమొక్రాటిక్, రిపబ్లికన్ ప్రభుత్వాలు రెండూ కారణమయినప్పటికీ డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు మరింత దిగజార్చా యని అమెరికన్‌లే గగ్గోలు పెడుతున్నారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేస్తానన్న ట్రంప్ నిజానికి అమెరికా పతనాన్ని మరింత వేగవంతం చేస్తున్నారని అనేకులు వాపోతున్నారు. అమెరికా ఫస్ట్ నినాదం ఇప్పుడు ఆర్థిక పనం దిశగా సాగుతోంది.

---------

# రష్యాలో ఇంటిలిజెన్స్ చీఫ్ పర్యటన

### సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్య పర్యటన



వాషింగ్టన్,ఆగస్ట్26 ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణలు తీవ్ర స్థాయిలో కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్.. మాస్కోలో రహస్యంగా దౌత్య పర్యటన చేపట్టారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నిన్న రష్యా లో అగ్రరాజ్య సైనిక విమానం ఒకటి ల్యాండ్ అవడం మిస్టరీగా మారిన సంగతి తెలిసిందే. ఆ విమానంలో వచ్చింది రాట్‌క్లిఫ్ అని తాజాగా బయటికొచ్చింది. రాట్‌క్లిఫ్ పర్యటనకు ముందు మాస్కోపై డ్రోన్లు, క్షిపణి దాడులు ఆపాలని ఉక్రెయిన్‌ను అమెరికా కోరింది. తమ సీనియర్ అధికారి ఒకరు రష్యాలో పర్యటించ నున్నారని గత సోమవారం అగ్రరాజ్యం నుంచి తమకు సమాచారం వచ్చిందని కీవ్ వెల్లడించింది. దాదాపు 8 గంటల పాటు సీఐఏ చీఫ్ మాస్కోలో ఉన్నట్లు విమానాల ట్రాకింగ్ డేటా తెలిపింది. అయితే, ఈ పర్యటనకు ఆయన సైనిక రవాణా విమానాన్ని ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా మిలిటరీ విమానం బోయింగ్ సి-17 గ్లోబ్‌మాస్టర్-3.. వ్నుకోవ్ విమానాశ్రయంలో దిగగానే దౌత్య నంబరు ప్లేట్లతో ఉన్న కాన్వాయ్ అక్కడకు చేరుకున్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ పర్యటనలో రాట్‌క్లిఫ్ ఎవరిని కలిశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. అటు అమెరికా సీఏఐ కార్యాలయం ఈ కథనాలపై స్పందించలేదు. ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న వేళ సీఐఏ చీఫ్ మాస్కోకు రావడం చర్చనీయాంశమైంది. ఆయన ఎందుకొచ్చా రన్న దానిపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి.

ఇరాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యంగా అమెరికా 'ఆపరేషన్ ఎకనమిక్ అవుట్‌కాస్ట్'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అంటే టెహ్రాన్‌తో వ్యాపారం సాగించే సంస్థలు, దేశాలను లక్ష్యంగా చేసుకుని పలు ఆంక్షలు విధించనుంది. ఇరాన్‌కు రష్యా వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉంది. మరోవైపు, నాటో సభ్య దేశంలో రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా నిఘా సంస్థ ఇటీవల హెచ్చరించింది. నాటో దేశంపై మాస్కో సైబర్ దాడులు, కోవర్ట్ ఆపరేషన్‌లు లేదా చిన్న స్థాయి సైనిక దురాక్రమణ చేపట్టే ప్రమాదం ఉన్నట్లు తెలిపింది. దాని గురించి చర్చించేందుకు సీఐఏ చీఫ్ వచ్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా.. సీఐఏ అధిపతులు ఇలా రష్యాలో దౌత్య పర్యటనలు చేపట్టడం తొలిసారి కాదు. బైడెన్ హయాంలో 2021 నవంబరులో నాటి సీఐఏ చీఫ్ విలియం బర్న్స్ మాస్కోలో పర్యటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధానికి రష్యా సన్నాహాలు చేస్తోన్న సమయంలో ఆ పర్యటన చోటుచేసుకుంది. నాడు సీఐఏ డైరెక్టర్ నేరుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం జరిపారు.

ఉక్రెయిన్‌పై యుద్ధం జరిపితే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, అగ్రరాజ్యం మాటను పెడచెవిన పెట్టిన మాస్కో.. 2022 ఫిబ్రవరిలో కీవ్‌పై సైనిక చర్య ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# మోహన్ భగవత్ కార్యక్రమంపై హమ్దానీ వ్యతిరేకత

## మేయర్ తీరుపై మండిపడ్డ అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్



న్యూయార్క్,ఆగస్ట్26 న్యూయార్క్‌లో జరగనున్న ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కార్యక్రమంపై ఆ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మమ్దానీ వైఖరిపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ తీవ్రంగా స్పందించారు. మమ్దానీ, ఆయనతో ఉన్నవారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆగస్టు 29న జరగనున్న కార్యక్రమంలో ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించను న్నారు. అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అమెరికన్ హిందూ సమాజాన్ని ఒకతాటి పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు పేర్కొంటు న్నారు. ఈ కార్యక్రమంపై న్యూయార్క్ నగర మేయర్ మమ్దానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ఇప్పటివరకు బహుళత్వం, లౌకిక విలువలు, ప్రతి ఒక్కరికీ స్థానం ఉన్న దేశంగా ఉందని, ఇలాంటి విలువలకు భిన్నంగా ఒక వర్గాన్ని వెలివేసే ధోరణి పెరగడం తనకు ఆందోళన కలిగిస్తోందని మమ్దానీ పేర్కొన్నారు. ఆర్‌ఎస్ఎస్ నిర్వహిం చనున్న కార్యక్రమాన్ని తాను వ్యతిరేకి స్తున్నట్లు చెప్పారు. యితే ఇది ప్రైవేట్ కార్యక్రమం కావడంతో దాన్ని రద్దు చేసే చట్టపరమైన అధికారం తనకు ఉందో లేదో తెలియదని స్పష్టం చేశారు.ర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని వ్యతిరేకించిన మమ్దానీపై అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ విమర్శలు గుప్పించారు. మోదీ, బీజేపీని వ్యతిరేకించడం వల్లే ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని వ్యతిరేకించేవారు కావాలంటే డబ్బు సమీకరించి తమ సొంత ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. మోదీ వ్యతిరేకతతో మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆర్‌ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమం తనకు నచ్చిందని, భారత్‌లో మత స్వేచ్ఛపై అర్థవంతమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు మిల్బెన్ తెలిపారు.

# పటేల్ పట్వారీ విధానంతో భూసమస్యలు తక్కువే

### బిఆర్‌ఎస్ ధరణితో దోపిడీ మొదలు పెట్టింది

### ప్రభుత్వ సలహాదారు విహెచ్ విమర్శలు




హైదరాబాద్,ఆగస్ట్26 గతంలో పటేల్ పట్వారి విధానం వల్ల భూ సమస్యలు తక్కువగా ఉండేవని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గతంలో భూ సమస్యలు అంతగా వచ్చేవి కావన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం.. ధరణితో పాటు అనేక సమస్యలు తీసుకొచ్చిందని వ్యాఖ్యానించారు. నాడు ఇందిరా గాంధీ పంచిన భూములను మళ్లీ భూస్వాములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పిదాలు జరుగుతున్నాయని.. రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు సూచించారు. ఈ మేరకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వీహెచ్ పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌ను కట్టి ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా మార్చారని తెలిపారు. గాంధీభవన్ కూడా ప్రజల సమస్యల పరిష్కార వేదిక అయ్యేలా ముఖాముఖీ కార్యక్రమం చేపట్టారని చెప్పారు.ఈరోజు ముఖాముఖి కార్యక్రమంలో.. భూములకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా తన దృష్టికి వచ్చినట్లు వీహెచ్ తెలిపారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవ్వాలని చూస్తున్నారని వీహెచ్ అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమెరికాలో సాధ్యమని.. భారత దేశంలో కాదన్నారు. ప్రధాని మోదీకి, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని.. అందుకే భారత్‌ను అమెరికాలా చేయాలని మోదీ చూస్తున్నారని అన్నారు. భారత్ సెక్యులర్ దేశమని.. ఇక్కడ వన్ నేషన్ వన్ ఎలక్షన్ సాధ్యం కాదని చెప్పారు. భారత దేశంలో భిన్న మతాలు, భిన్న కులాల ఉన్నాయన్నారు. కేంద్రం చేస్తున్న క్యాస్ట్ సెన్స్, కులగణనలో బీసీల కాలమే లేదని తెలిపారు. అలాంటిది వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎక్కడిదని ప్రశ్నించారు. 70 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తారా అంటూ నిలదీశారు. ముందు బీసీల సంగతి తేల్చాలన్నారు. 'మేము వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు వ్యతిరేకం' అని స్పష్టం చేశారు. కులగణన పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ఓట్లకు, ఈసీ లెక్కలకు తేడా ఉందని వీహెచ్ పేర్కొన్నారు.




# హైదరాబాద్‌లో ఏఎంఐ ఏఐ ఫెసిలిటీ

హైదరాబాద్ పునరుత్పాదక ఇంధన రంగ సంస్థ గ్రీన్‌కో గ్రూప్ ప్రమోటర్లకు చెందిన కృత్రిమ మేధ మౌలిక వసతుల ప్లాట్‌ఫామ్ 'ఏఎం ఇంటెలిజెన్స్' (ఏఎంఐ).. హైదరాబాద్‌లో తన తొలి ఏఐ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం కంపెనీ వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో డెలివరీ కోసం 9,000 ఎన్‌విడియా రుబిన్ గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ)ను ఆర్డర్ చేసింది. ఎన్‌విడియాకు చెందిన అత్యాధునిక ఏఐ కంప్యూటింగ్ హార్డ్‌వేర్ ఉత్పత్తి ఇది. భారత్‌తో పాటు అమెరికా, ఫిన్లాండ్, మలేషియాలో మొత్తం 800 కోట్ల డాలర్ల (రూ.76,800 కోట్లు) పెట్టుబడులతో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏఐ కంప్యూటింగ్ కేంద్రాలను 2030 నాటికి ఏర్పాటు చేయాలని ఏఎంఐ లక్ష్యంగా పెట్టుకుంది. తొలివిడతగా హైదరాబాద్‌లో 30 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ ఫెసిలిటీని నిర్మిస్తోంది

# రాఖీ పండగ వ్యాపారం.. రూ.30,000 కోట్లు



న్యూఢిల్లీ: సోదర సోదరీమణుల బంధానికి ప్రతీక రాఖీ. ఈ ఏడాది రాఖీల దేశవ్యాప్త విక్రయాలు దాదాపు రూ.25,000 కోట్లకు చేరుకోవచ్చని అఖిల భారత వర్తకుల సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేసింది. ఈ నెల 28న రాఖీ పౌర్ణమి సందర్భంగా మిఠాయిలు, డ్రైఫ్రూట్స్, బహుమతులు, వస్త్రాలు, ఎలక్ష?ట్రనిక్స్ తదితర ఉత్పత్తుల కొనుగోళ్లను కూడా కలిపితే మొత్తం వ్యాపారం రూ.30,000 కోట్లు దాటనుందని సీఏఐటీ అంటోంది. అందులో ఢిల్లీ మార్కెట్ వాటాయే రూ.4,000 కోట్ల స్థాయిలో ఉండనుందని ఈ అసోసియేషన్ పేర్కొంది. గడిచిన 2-3 ఏళ్ల నుంచి చైనా రాఖీల వరద తగ్గిందని.. కొనుగోలుదారులు దేశీయంగా తయారైన రాఖీలు, స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇస్తున్నారని సీఏఐటీ జాతీయ కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ అన్నారు. ముఖ్యంగా యువ కొనుగోలుదారులు థీమ్ బేస్డ్ రాఖీల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని ఆయన చెప్పారు.

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ విక్రేతలపై రుసుము పెంపు

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్ ద్వారా ఉత్పత్తులను విక్రయించే విక్రేతల నుంచి వసూలు చేసే రుసుము, జరిమానాను పెంచాయి. త్వరలోనే పండగ సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అతి తక్కువ మార్జిన్లతో ఈ ప్లాట్‌ఫామ్స్ ద్వారా వ్యాపారం చేస్తున్న చిన్న, మధ్య స్థాయి వ్యాపారులకిది భారంగా పరిణమించనుందని విక్రేతలంటున్నారు. అమెజాన్ ఇండియా తన విక్రేతల ఫోరమ్‌లో జారీ చేసిన నోటీసు ప్రకారం.. పెంచిన చార్జీలు ఈ నెల 17 నుంచి అమల్లోకి వచ్చాయి. అమెజాన్ తన విక్రేతలకు ఆఫర్ చేస్తున్న ఈజీ షిప్, సెల్ఫ్ షిప్ సర్వీసులకు సంబంధించి ఆర్డర్ రద్దు రుసుమును పెంచింది. కాగా, ఫ్లిప్‌కార్ట్ తన విక్రేతలకు ఆర్డర్ల సరఫరాలో లోపాలు, వైఫల్యాలకు సంబంధించి ఈ నెల 23 నుంచి అమల్లోకి వచ్చేలా మూడంచెల జరిమానా విధానాన్ని ప్రవేశపెట్టింది.

# మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ కేసులు.



రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవడంతో పాటు మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాల్సిన అవసరాన్ని తాజా గణాంకాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. గుజరాత్‌లో మహిళలకు వచ్చే మొత్తం క్యాన్సర్ కేసుల్లో సుమారు 31.2 శాతం స్తన క్యాన్సర్ కేసులేనని రాష్ట్ర గణాంకాలు వెల్లడించాయి. ముందుగానే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ప్రపంచ స్తన క్యాన్సర్ పరిశోధన దినోత్సవం సందర్భంగా గుజరాత్ ఆరోగ్య శాఖ ఈ అంశంపై దృష్టి సారించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ గుజరాత్ క్యాన్సర్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జీసీఆర్ఐ)లో 2025లోనే 1,541 కొత్త స్తన క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. మహిళల్లో క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో ముందస్తు గుర్తింపు, అవగాహన కీలకమని అధికారులు పేర్కొన్నారు.

**స్వయంగా పరీక్షించుకోవాలి..**

30 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా స్వయంగా రొమ్ములను పరీక్షించుకోవాలని సూచించారు. 40 ఏళ్లు పైబడిన మహిళలు డిజిటల్ మామోగ్రఫీ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రొమ్ములో అసాధారణమైన గడ్డ కనిపించినా, ఇతర అనుమానాస్పద లక్షణాలు ఉన్నా ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని లేదా జీసీఆర్ఐని సంప్రదించాలని సూచించారు. గుజరాత్‌లో మహిళలకు వచ్చే క్యాన్సర్లలో స్తన క్యాన్సర్ వాటా 31.2 శాతంగా ఉంది. అహ్మదాబాద్ జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీ గణాంకాల ప్రకారం 0 నుంచి 74 ఏళ్ల వయసు కలిగిన మహిళల్లో ప్రతి 12 మందిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. భారత్‌లో కూడా మహిళల్లో స్తన క్యాన్సర్ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ఉంది. గ్లోబోకాన్ 2022 గణాంకాల ప్రకారం 2022లో దేశంలో 14,13,316 కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. వీటిలో మహిళల్లో 1,92,020 కొత్త రొమ్ము క్యాన్సర్ కేసులు ఉన్నాయి. మహిళల్లో నమోదైన మొత్తం క్యాన్సర్లలో ఇవి 26.6 శాతానికి సమానం.

**50 ఏళ్ల లోపు వారే అధికం..**

గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ అంచనాలను ఉటంకిస్తూ.. 2024లో రాష్ట్రంలో మొత్తం 77,205 క్యాన్సర్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వీటిలో మహిళల్లో స్తన క్యాన్సర్ అత్యధిక వాటాను కలిగి ఉంది. జీసీఆర్ఐలో నమోదైన గణాంకాలను పరిశీలిస్తే 2015 నుంచి 2025 మధ్య రొమ్ము క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 2025లో నమోదైన 1,541 కొత్త కేసుల్లో 41 నుంచి 50 ఏళ్ల వయసు కలిగిన మహిళలే అత్యధికంగా ఉన్నారు. ఈ వయసు విభాగంలో 469 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత 51 నుంచి 60 ఏళ్ల వయసు కలిగిన మహిళల్లో 436 కేసులు నమోదయ్యాయి. 1972లో స్థాపించిన జీసీఆర్ఐ ప్రస్తుతం రాష్ట్రంలోని కీలక క్యాన్సర్ చికిత్సా కేంద్రాల్లో ఒకటిగా అభివృద్ధి చెందిందని అధికారులు తెలిపారు. 2025లో ఈ సంస్థలో మొత్తం 26,812 మంది క్యాన్సర్ రోగులు చికిత్స పొందారు. వీరిలో 17,665 మంది గుజరాత్‌కు చెందినవారు కాగా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి 9,147 మంది వచ్చారు.

# జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను అధికంగా ఉపయోగిస్తున్నారా..



కృత్రిమ స్వీటెనర్లను చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలనునియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్-2 మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా-విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం 31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది.

**ఎలాంటి ప్రభావం పడుతుంది..**

కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్-ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటెనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం.

# మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉందా..



పరుగుల జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కాలేయం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే సరైన ఆహారం, జీవనశైలి మార్పులు చాలా ముఖ్యం. కాలేయం మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం. ఇది శరీరంలో ఉన్న విష పదార్థాల (ఒశీఞఱఅం) ను తొలగించడం, రక్తాన్ని శుభ్రపరచడం, శక్తిని నిల్వ చేయడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తుంది. కాబట్టి కాలేయాన్ని కాపాడుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటాం. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్యమైన ఆహారాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఆకుకూరలు : పాలకూర తదితర ఆకుకూరలు కాలేయానికి చాలా మంచివి. ఇవి శరీరంలో ఉన్న విషాలను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవాళ్లు తరచూ ఆకుకూరలను తమ ఆహారంలో భాగం చేసుకోవాలి.

వెల్లుల్లి : వెల్లుల్లిలో ఉండే సహజ పదార్థాలు కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. కాబట్టి వెల్లుల్లిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలి.

సిట్రస్ పండ్లు : నిమ్మ, నారింజ, ఉసిరి వంటి సిట్రస్ జాతి పండ్లలో విటమిన్ జ పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ జ కలిగిన పండ్లను తరచూ తీసుకోవడంవల్ల ఉండి కాలేయాన్ని శుభ్రంగా ఉంచుతాయి.

పసుపు : పసుపు సహజ ఔషధం. వాపును తగ్గించి కాలేయ కణాలను రక్షిస్తుంది. కాబట్టి కాలేయ సమస్య ఉన్నవాళ్లు తమ ఆహారంలో తప్పకుండా సిట్రస్ పండ్లను భాగం చేసుకోవాలి.

# ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన




నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.



## బికినీతో రక్షాబంధన్ యాడ్ విమర్శల వెల్లువతో సోషల్ మీడియా నుంచి తొలగింపు

ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గీవా' ఇటీవల విడుదల చేసిన రక్షాబంధన్ ప్రకటన సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, పలువురు నెటిజన్లు మరియు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిందూ సంప్రదాయాలను, పవిత్రమైన రక్షాబంధన్ పండుగను తప్పుగా చిత్రీకరించేలా ఈ ప్రకటన ఉందంటూ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ పవిత్రతకు భంగం కలిగించేలా యాడ్ కంటెంట్ ఉందంటూ బ్రాండ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకత పెరగడంతో అప్రమత్తమైన 'గీవా' యాజమాన్యం తక్షణమే స్పందించింది. వివాదాస్పదమైన ఆ ప్రకటనను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, మీడియా మాధ్యమాల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదంపై వివరణ ఇస్తూ జీవా సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, ఎప్పుడూ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవడాన్ని నమ్మే మా బ్రాండ్, ఈసారి ఆ ఆనందాన్ని పెంపుడు జంతువులకు కూడా విస్తరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను రూపొందిం చాము. అయితే, మా తాజా ప్రకటన సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలనుఅది మా ఉద్దేశం కానే కాదు.




## సుహాస్ విలన్‌గా సముద్ర నేపథ్య కథతో మండాడి

కోలీవుడ్ నటుడు సూరి హీరోగా, టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'మండాడి'. సముద్రం నేపథ్యంలో రాబోతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను 'సెల్ఫీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.

. తమిళనాడులోని తీర ప్రాంతాలకు చెందిన సాంప్రదాయ బోట్ రేస్ పోటీల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సముద్రం నేపథ్యంలో సాగే హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇందులో సూరి సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తెలుగు నటుడు సుహాస్‌తో పాటు ప్రముఖ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మరో మాఫియా డాన్ కథ

కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా అనగానే 'టాక్సిక్'పై దేశవ్యాప్తంగా అంచనాలు మొదలయ్యాయి. దానికి తగ్గట్టే ఈ సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై ఆసక్తిని పెంచాయి. భారీ తారాగాణంతో, హాలీవుడ్ స్థాయి అత్యున్నత సాంకేతిక విలువలతో, ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో బుధవారం 'టాక్సిక్' విడుదలైంది. గంగా (నయనతార), రాయ(యశ్) అక్కాతమ్ముళ్లు. చిన్నతనంలోనే అమ్మానాన్న దూరం కావడంతో రాయను గంగే అమ్మగా మారింది. తన జీవితాన్ని పణంగా పెట్టి మరీ తమ్ముడ్ని పెంచి పెద్ద చేసింది. చిన్నతనం నుంచీ నేర ప్రపంచంలోనే పెరిగి పెద్ద కావడంతో ఇద్దరూ నేరప్రవృత్తితోనే ఎదుగుతారు. గోవా నేరసామ్రాజ్యానికి తన తమ్ముడ్ని అధిపతిగా చూడాలనుకుంటుంది గంగ. అందుకోసం అప్పటికే గోవాను ఏలుతున్న ఓ మాఫియా డాన్‌తో చేతులు కలుపుతుంది. ఆ గ్యాంగ్‌లో రాయ కీలకమైన వ్యక్తిగా ఎదుగుతాడు. మాఫియా డాన్ కూతురు రెబెక్కా(తార సుతారియా) రాయకు చేరువవుతుంది. ఇద్దరూ ఒకటవుతారు. మరోవైపు ప్రత్యర్థుల దాడులు, ప్రతిదాడులతో కథ సాగుతూ ఉంటుంది. ఇంతలో రాయకు రాయల్ సర్కస్‌లో పనిచేసే నాడియా(కియారా అద్వానీ) పరిచయం అవుతుంది. మానసికంగా, శారీరకంగా కూడా ఇద్దరూ ఒకటవుతారు. ఈ క్రమంలో నాడియా గర్భవతి అవుతుంది. తన కూతురుని కాదని వేరొక అమ్మాయితో రాయా తిరుగుతున్నాడని తెలిసి మాఫియా డాన్ మండిపడతాడు. ఈ క్రమంలో జరిగిన కలామటీలో ఆ మాఫియా డాన్ రాయ్ చేతులో హతుడవుతాడు. అనుకోని పరిస్థితుల్లో శత్రువుల చేతుల్లో రాయా అక్క గంగ, రాయా ప్రేయసి నాడియా చిక్కుకుంటారు. కడుపులో ఉన్న బిడ్డను చంపుతామని బెదిరించి, నాడియా చేతులతోనే గంగను దండగులు చంపిస్తారు. అక్క చావుకు కారణమైన ప్రియురాలిని రాయ క్షమించాడా? శిక్షించాడా? నాడియా జీవితం ఎలాంటి మలుపు తీసుకున్నది? అక్క కోరిక ప్రకారం రాయా గోవా మాఫియా సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. కేజీఎఫ్'లో ఎలాగైతే నేర ప్రపంచంలో పెరిగి, డాన్‌గా ఎదుగుతాడో.. ఇందులోనూ దాదాపుగా అంతే. అదే ధోరణిలో కథ సాగింది. అందులో అమ్మ సెంటిమెంట్. ఇందులో అక్క సెంటిమెంట్. తప్పు చేసిన ఓ




తండ్రి మానసిక వేదనే ఈ సినిమా కథ అని చెప్పొచ్చు. సినిమా ప్రథమార్థం సాధారణ మాఫియా సినిమాలా అనిపించినా, ద్వితీయార్థం మాత్రం కథ కొత్త మలుపుతీసుకుంటుంది. ఆ మలుపుకు సంబంధించిన సంఘర్షణ ఆడియన్‌కి కొత్తగా అనిపిస్తుంది. ఏదేమైనా అసలు కథ కంటే యాక్షన్ అంశాలకే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్టు అనిపిస్తుంది.

# తమన్నా నటిస్తున్న ది వీవాన్ టీజర్ విడుదల

బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది వీవాన్'. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్‌ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్దార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో




గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్దార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.